# 13వ వార్డులో సాంబమూర్తికి ఘన సన్మానం






ఇల్లందు -ఇల్లందు మున్సిపల్ సభ్యుల ఎన్నికలలో కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తికి 13వ వార్డులోని ప్రజలు ,యూత్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు .బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యుడు సాంబమూర్తి మాట్లాడుతూ వార్డులోని సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కో ఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తికి పలువురు నేతలు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు

ఇల్లందు -ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక జరిగింది .ఈ ఎన్నికలలో ఎన్నికైన కో ఆప్షన్ సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తికి పలువురు ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ నేతలు శు







భాకాంక్షలు తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండేలా రాజు,మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అనసూర్య ,మాజీ చైర్మన్ వెంకటేశ్వరరావు ,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి సత్యనారాయణ దంపతులు, ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు గాలి పల్లి స్వరూప, కార్యదర్శి మేదరి నిర్మల, కౌన్సిలర్లు రంప రమ్య ,చల్లా విజయ భారతి ,ఉల్లంగి విజయలక్ష్మి ,హరి హర క్షేత్రం చైర్మన్ గందే సదానందం ,మాజీ కౌన్సిలర్లు అంకపాక నవీన్ ,సుదర్శన్ కోరి తదితరులు సాంబమూర్తికి పూలదండ వేసి శాలువతో ఘనంగా సన్మానించారు.

